క్లుప్తంగా

మృతుడి కుటుంబానికి పరామర్శ

వేములపల్లి : మండలంలోని శెట్టిపాలెం గ్రామానికి చెందిన జెడ్పీటీసీ సలహాదారు ఇరుగు వెంకటయ్య తండ్రి ఇరుగు భిక్షం అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు భిక్షం మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట జెడ్పీటీసీ మంగమ్మ, నాయకులు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, పాలుట్ల బాబయ్య, మజ్జిగపు పద్మ, మల్లయ్య యాదవ్, కట్టా మల్లేష్‌గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళ కడుపులో నుంచి 12 కిలోల కణితి తొలగింపు

పెద్దఅడిశర్లపల్లి : దేవరకొండ పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో ఒక మహిళ కడుపులో నుంచి 12కిలోల కణితిని తొలగించారు. తెలిసిన వివరాల ప్రకారం...నేరేడుగొమ్ము మండలం పడమటితండాకు చెందిన హంలీ అనే మహిళ గత కొన్ని నెలలుగా కడుపునొప్పి ఉబ్బసంతో బాధపడుతండగా కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తీసుకు వచ్చి పరీక్షలు నిర్వహించారు. కడుపులో కణితి ఉన్నట్లు గుర్తించి ఆపరేషన్ చేసి కడుపులో ఉన్న 12 కిలోల కణితిని తొలగించారు. దేవరకొండ లాంటి ప్రాంతంలో ఇలాంటి ఆపరేషన్ చేయడం తొలగించడం మొట్టమొదటిసారన్నారు.

అవిశ్వాసం పెట్టాలని వినతి

మిర్యాలగూడ : మండలంలోని తడకమళ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు సంజీవరెడ్డి, ఉపాధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లుపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడానికి కమిటీ సభ్యులు శుక్రవారం జిల్లా సహకార అధికారికి ఏకగ్రీవంగా తీర్మానాన్ని అందజేశారు. దీంతో జిల్లా సహకార సంఘం ఆదేశానుసారం జనవరి 18న ఉదయం 11గంటలకు సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా సహకార అధికారి ఆదేశాలు జారీ చేసినట్లు సభ్యులు చెన్నరాని శ్రీనివాస్, జిల్లా నగేష్, గుండు కోటయ్య, భాస్కర్లతోపాటు సభ్యులు పేర్కొన్నారు.

సీజ్ చేసిన వాహనాలకు వేలం

పెద్దఅడిశర్లపల్లి : దేవరకొండ నియోజకవర్గ పరిధిలో అక్రమ మద్యం తరలిస్తూ పట్టుబడిన వాహనాలకు శుక్రవారం దేవరకొండ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లో వేలం పాట నిర్వహించినట్లు ఎక్సైజ్ సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ వేలం పాటలో మొత్తం 15వాహనాలకు గాను రూ.12.47లక్షల ఆదాయం జీఎస్టీతో కలిపి సమకూరినట్లు ఆయన పేర్కొన్నారు.

మున్సిపల్ వైస్ చైర్మన్‌కు నివాళి



వైస్ చైర్మన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కౌన్సిలర్లు, అధికారులు

మిర్యాలగూడ టౌన్ : మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర కోటేశ్వర్‌రావు ఆకాల మృతిపై శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సంతాపం సభను నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, కమిషనర్ పూర్ణచందర్‌లు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భార్గవ్ మాట్లాడుతూ తోటి కౌన్సిలర్ కుర్ర కోటేశ్వర్‌రావు ఆకాల మృతి దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ కరుణాకర్, మున్సిపల్ డీఈ సాయిలక్ష్మి, టీఎంసీ బక్కయ్య, కౌన్సిలర్ నిరంజన్‌రెడ్డిలతో పాటు పలువురు కౌన్సిలర్లు తదితరులున్నారు.

సమీకృత వ్యవసాయంతో ఆర్థికాభివృద్ధి



ఆగ్రో ఫామ్‌లో గొర్రెలను పరిశీలిస్తున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

త్రిపురారం : సమీకృత వ్యవసాయంతో రైతులు నిరంతరం ఆర్థికాభివృద్ధి సాధించవచ్చని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మర్ల అనీల్ ఆగ్రో ఫామ్‌ను స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కోటిరెడ్డితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆగ్రో ఫామ్‌లో వివిధ రకాల పంటలు, గడ్డిజాతుల సాగు, గొర్రెలు, మేకలు, కోళ్ల పెంపకాన్ని పరిశీలించారు. మూగ జీవాలు, కోళ్లకు అందించే దానా గడ్డి జాతీ మొక్కల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మర్ల అనీల్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. రైతులు ఒక్క పంట సాగుపైనే ఆధారపడకుండా పంట మార్పిడి చేసుకోవాలని, నిత్య ఆదాయ వనరులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ ఎంపీపీ భగవాన్ నాయక్, శ్యాం సుందర్ రెడ్డి, గోపు కోటి రెడ్డి, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఆరు గ్యారంటీలు అందజేస్తాం



మిర్యాలగూడ : దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్, అధికారులు



దేవరకొండ : దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

మిర్యాలగూడ : రేషన్‌కార్డు లేనివారు కూడా ప్రభుత్వ పథకాలకు దరఖాస్తులు చేసుకోవచ్చని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలంలోని తక్కెళ్లపాడు, ఊట్లపల్లి గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై పదేళ్ల కాలంలో ప్రభుత్వ ఒక్క రేషన్ కార్డు కూడా జారీ చేయలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, సర్పంచ్ శ్రీను, కాంగ్రెస్ నాయకులు గాయం ఉపేందర్‌రెడ్డి, గుండు నరేందర్, మేడ సురేందర్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, గ్రామశాఖ నాయకులు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రెండో రోజు 1075 దరఖాస్తులు స్వీకరణ

నిడమనూరు : ప్రజా పాలన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల కార్యక్రమంలో రెండో రోజు 1075 మంది దరఖాస్తులు చేసుకున్నారని ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్ తెలిపారు. మండలంలోని మారుపాక(325), ఎర్రగూడెం(190), రాజన్నగూడెం(390), గుంటుకగూడెం(170) గ్రామాల్లో శుక్రవారం ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించి దరఖాస్తులను స్వీకరించారు. మండలంలోని గుంటుకగూడెంలో నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ రాజ్‌కుమార్, మారుపాకలో తహసీల్దార్ కృష్ణయ్య, రాజన్నగూడెంలో జెడ్పీటీసీ నందికొండ రామేశ్వరి ప్రజాపాలనలో దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్, సర్పంచ్‌లు ముంగి జ్యోతిశివమారయ్య, శంకర్, డీటీ రషీద్, నాయకులు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

చందంపేట : ప్రజలు గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు అన్నారు. శుక్రవారం చందంపేట మండలంలోని ముదుదండ్లతో పాటు ఆయా గ్రామాల్లో గ్రామ సభను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాములునాయక్, గ్రామ సర్పంచ్ లోకసాని అనురాధ, పంచాయతీ కార్యదర్శులు అంజయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

చింతపల్లి : ప్రజా పాలనలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని మధనాపురం, మల్లారెడ్డిపల్లి, తక్కెళ్లపల్లి, తిరుమలాపురం గ్రామాల్లో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ఆరు గ్యారంటీలకు సంబంధించి ప్రజల వద్ద నుంచి తహసీల్దార్ శంషొద్దీన్ దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అర్షద్, ఆర్ఐ యాదయ్య, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదతరులు పాల్గొన్నారు.

అర్హులు దరఖాస్తు చేసుకోవాలి

త్రిపురారం : గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ కాంగ్రెస్ పార్టీ పాలనలో ఆరు గ్యారంటీలు అందుతాయని ఎంపీపీ అనుముల పాండమ్మ, జెడ్పీటీసీ ధనావత్ భారతీ అన్నారు. శుక్రవారం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని సత్యంపాడు తండా, లోక్యా తండా, అంజన పల్లి, బడాయిగడ్డ గ్రామాల్లో గ్యారంటీ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సైదయ్య, మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ నాయక్, పద్మ, హనుమంతు పాల్గొన్నారు.

అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలి

వేములపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో చేపట్టిన గ్రామసభలో ఆరు గ్యారంటీ పథకాలకు గాను అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ జానయ్య శుక్రవారం తెలిపారు. దరఖాస్తు ఫారాలు సరిపడా ఉన్నాయని ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌శర్మ, డీటీ నిర్మలాదేవి, ఏఓ రుషేంద్ర మణి, ఏఈ చిన్నినాయక్, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కృష్ణమూర్తి, వెంకన్న, జెట్టి నాగయ్య, శ్రీనివాస్‌రెడ్డి, కవిత, సుధాకర్, సురేష్ పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : ప్రజాపాలనలో భాగంగా ఆరు గ్యారంటీ పథకాలకు నందికొండ మున్సిపాలిటీలోని హిల్‌కాలనీలో 3వ వార్డులో శుక్రవారం దరఖాస్తులు స్వీకరించారు. అధికారులు దరఖాస్తు క్లారిటీ చెప్పకపోవడంతో పథకాలు అందుకుంటున్న సైతం తిరిగి దరఖాస్తు చేసుకుంటున్నారు.

ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి

హాలియా : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు పరిచేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనను అర్హులైన ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని హాలియా మున్సిపల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, మండల తహసీల్దార్ జయశ్రీ, ఎంపీడీఓ లక్ష్మి అన్నారు. శుక్రవారం అనుముల మండలంలోని పంగవాని కుంట, పంగవానికుంటతండ, నాయుడుపాలెం గ్రామాలతో పాటు హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 3, 4,5,10,11,12 వార్డుల్లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమాల్లో వారు వేర్వేరుగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కందిమళ్ల వీరారెడ్డి, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మున్సిపల్ ఫ్లోర్ లీడర్లు చింతల చంద్రారెడ్డి, వర్ర వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, జిల్లా నాయకులు లింగారెడ్డి, తదితరులు ఉన్నారు.

డిండి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం శుక్రవారం మండలంలోని రెండో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా గోనెకొల్, జెత్యతండా, నిజాంనగర్, పడమటితండా, ఎర్రగుంటపల్లి గ్రామాల్లో మొత్తం 907దరఖాస్తులు స్వీకరించినట్లు తహసీల్దార్ తిర్పతయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ ముస్తఫా, ఆర్ఐ.శ్యామ్, వివిధ శాఖల మండలాధికారులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ ఆజ్మీరా దేవిక తెలిపారు. మండలంలోని అంగడిపేట, అజ్మాపురం, కేశంనేనిపల్లి, పుట్టంగండి గ్రామాల్లో రెండో రోజు మండలంలో 1498 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. మూడో రోజు మండలంలోని మేడారం, కోదండాపురం, పోల్కంపల్లి గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీల పథకానికి అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని ప్రజాపాలన మండల ప్రత్యేక అధికారి రవీందర్ అన్నారు. శుక్రవారం తిరుమలగిరి. అల్వాల, శ్రీరాంపల్లి, రాజవరం గ్రామాల్లో గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ యాదగిరి, ఎంపీడీఓ ఖాజా అస్గర్‌అలీ, ఎంపీఓ పద్మ, సర్పంచ్‌లు పాపిరెడ్డి, సైదమ్మఅంజి, శ్రవణ్‌కుమార్‌రెడ్డి, నాగేష్, పాల్గొన్నారు.

రెండో రోజు 1324 దరఖాస్తులు

పెద్దవూర : ప్రజా పాలన గ్రామ సభలలో రెండవ రోజు 1324 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ విజయాకుమారి తెలిపారు. రెండోరోజు మండలంలోని బట్టుగూడెం, పోతునూరు, పొట్టివానితండా గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలను నిర్వహించారు. మొదటిరోజు 308దరఖాస్తులు వచ్చాయి. కాగా రెండు రోజుల్లో ఆరు గ్రామ పంచాయతీల్లో మొత్తం 1632 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీ శ్రీదేవి, సూపరింటెండెంట్ అఫీజ్, కార్యదర్శులు, సర్పంచ్‌లు, పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ ఆర్డీఓ చెన్నయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని ఉల్సాయిపాలెం గ్రామంలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలాజీనాయక్, తహసీల్దార్ సురేష్‌కుమార్, ఎంపీఓ మసూద్ షరీఫ్, సర్పంచ్ ప్రియాంక, ఆర్ఐ ఠాగూర్ రామకృష్ణ పాల్గొన్నారు.



హాలియా : దరఖాస్తులు స్వీకరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పార్వతమ్మ శంకరయ్య, కమిషనర్

రెండో రోజు పెరిగిన దరఖాస్తులు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మున్సిపాలిటీలో 48 వార్డుల నుంచి రెండో రోజు దరఖాస్తులు స్వీకరణ సంఖ్య పెరిగింది. శుక్రవారం ఆయా వార్డుల నుంచి 6103 మంది ప్రజలు లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్నట్లు మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ తెలిపారు. 48 వార్డులకు గాను 16 మందితో టీం లీడర్లు ఏర్పాటు చేసి వీరిలో పరిధిలో వార్డులను సిబ్బందిని ఏర్పాటు చేశారు. రెండో రోజు 6103 మంది దరఖాస్తు చేసుకున్నారు. మున్సిపాలిటీలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మొత్తం 8502 మంది ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూతకు దరఖాస్తులను చేసుకున్నారు.

సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

పెద్దఅడిశర్లపల్లి : రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి ప్రజా సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలోని 5వ వార్డులో ప్రజాపాలన కార్యక్రమాన్ని అయన పరిశీలించి దరఖాస్తుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, సిరాజ్‌ఖాన్, పున్న వెంకటేశ్వర్లు తదితరుల పల్గొన్నారు.



చందంపేట : ముదుదండ్లలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఆర్డీఓ శ్రీరాములు



త్రిపురారం : సత్యంపాడు తండాలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీపీ పాండమ్మ, అధికారులు



అడవిదేవులపల్లి : ప్రజా పాలనలో మాట్లాడుతున్న ఆర్డీఓ చెన్నయ్య



వేములపల్లి : దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీడీఓ జానయ్య

నేడు జాతీయ లోక్‌అదాలత్

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని కోర్టు ఆవరణలో ఈనెల 30న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు మండల న్యాయసేవా అధికార సంస్థ అధ్యక్షులు, అదనపు జిల్లా న్యాయమూర్తి జి. వేణు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కక్షిదారులు రాజీపడదగిన కేసులను ఈ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

నిడమనూరు : మండల కేంద్రంలో మృతి చెందిన జోగు లింగయ్య(65) అంత్య క్రియల అనంతరం వచ్చిన బంధు మిత్రులకు బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆర్థికంగా ఇబ్బంది ఉన్న నిరుపేద కుటుంబాలకు అన్నదానం చేయడానికి బుసిరెడ్డి ఫౌండేషన్ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. నిరుపేదలు ఎప్పుడైన ఇలాంటి సందర్భం వస్తే టోల్ ఫ్రీ నంబర్ 9581742356 కు ఫోన్ చేసి వివరాలు అందిస్తే అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి తెలిపారు.

డీఎంకు వినతి

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ ఆర్టీసీ డిపో నుంచి ఇనుకబావిగూడెం మీదుగా వెళ్లే బస్సులను పునరుద్ధరించాలని కోరుతూ శుక్రవారం మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోప్పని నగేష్ ఆధ్వర్యంలో ఆర్టీసీ డీఎం బొల్లెద్దు పాల్‌కు వినతిపత్రం అందజేశారు. వినతి పత్రాన్ని అందజేసిన వారిలో తోపు చర్ల మాజీ సర్పంచ్ వల్లపుదాసు యాకోబు, బొప్పాని రవికుమార్, పాంపాటి వినయ్‌లతో ఆయా గ్రామాల యువకులు ఉన్నారు.

కాజ్‌వే పరిశీలన

మిర్యాలగూడ : మండలంలోని తక్కెళ్లపాడు గ్రామంలో నిర్మించిన హైలెవెల్ కాజ్‌వే బ్రిడ్జి కుంగిపోయి ప్రమాదకరంగా ఉండడంతో శుక్రవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం బ్రిడ్జిని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్మించకపోవడంతో కుంగిపోయి ప్రమాదకరంగా మారిందన్నారు. గతంలో పలుమార్లు గ్రామస్తులు తన దృష్టికి తీసుకురాగా పరిశీలించినట్లు తెలిపారు. అధికారులతో చర్చించి నూతన బ్రిడ్జి నిర్మాణ పనులు చేపడుతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

త్రిపురారం : మండలంలోని బాబుసాయి పేట గ్రామ శివారు వ్యవసాయ పొలాల్లో పేకాట స్థావరంపై శుక్రవారం త్రిపురారం పోలీసులు దాడి చేసి తొమ్మిది మంది పేకాటరాయుళ్లను అరెస్ట్ చేశారు. ఎస్ఐ వీర శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామ శివారులో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో ఆకస్మికంగా దాడులు చేసి వారిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుంచి రూ. 41,250 నగదు, 8 సెల్‌ఫోన్లు 8బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అరెస్ట్ చేయడానికి సహాయ సహకారాలు అందించిన ఏఎస్ఐ రామయ్య, వీరయ్య, శ్రీనివాస్, నాగేశ్వరరావు, నరేందర్, శ్రీను, అనిల్‌లను ఎస్ఐ అభినందించారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



హాలియా : బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న పాండురంగారెడ్డి

హాలియా : హాలియా పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దోరేపల్లి వెంకటేశ్వర్లు చిన్న కుమారుడు తరుణ్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి శుక్రవారం హాలియా పట్టణంలోని బాధిత నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. పరామర్శించిన వారిలో ఎస్సీ సెల్ నాయకుడు బుర్రి మొగులయ్య, తిరుమలగిరి మండల వైస్ ఎంపీపీ దిలీప్‌రెడ్డి, నెల్లికల్ సర్పంచ్ జనార్ధన్‌రెడ్డి, తిరుమలనాథస్వామి, ఆలయ చైర్మన్ రాంరెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, షేక్ ముస్తాఫా, వివిఎస్ ప్రసాద్, వెంకన్న యాదవ్, శివానందరెడ్డి, నాగార్జున్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, లింగస్వామి, కోటేష్, అబ్దుల్ కరీం, సజ్జన్ పాల్గొన్నారు.

పెద్దవూర : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున రూ.50వేల ఆర్థిక సాయం అందజేశారు. శుక్రవారం మండలంలోని పూల్యాతండా, మల్లెవానికుంటతండాలలోని మృతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి వైస్ ఎంపీపీ దిలీప్‌రెడ్డి, నాయకులు జనార్ధన్‌రెడ్డి, రాంరెడ్డి, కృష్ణారెడ్డి, ముస్తఫా, వీవీఎస్ ప్రసాద్, వెంకన్న, శ్రీను, సీతారాంనాయక్, శివానందరెడ్డి, నాగార్జునరెడ్డి, కోటేష్, సజ్జన్, కరీం, రాములు, సామ్య, శ్రీనునాయక్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ



పెద్దఅడిశర్లపల్లి : శారద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి జగదీష్ రెడ్డి



డిండి : సవారి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పిస్తున్న రవీంద్రకుమార్

పెద్దఅడిశర్లపల్లి : బీఆర్ఎస్ పార్టీ నాయకులు నేనావత్ కిషన్ నాయక్ మాతృమూర్తి శారద మృతి బాధాకరం అని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం దేవరకొండ మండలం సూర్యతండాలో శారద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబసభ్యులకు మనోధైర్యాన్నిచ్చారు. ఆయన వెంట ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్, దేవేందర్‌రావు, టీవీఎన్‌రెడ్డి, సురేష్‌గౌడ్, వెంకటేశ్‌గౌడ్, పాల్గొన్నారు.

కోటయ్యకు నివాళి

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని అమ్మావానిగూడెం గ్రామానికి చెందిన వార్డు సభ్యులు సోర్సు కోటయ్య మృతి బాధాకరం అని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందిన కోటయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాజు, హరికృష్ణ, కృష్ణ, బాలు, వెంకటయ్య, ఇద్దయ్య పాల్గొన్నారు.

సవారి మృతి బాధాకరం

డిండి : మండల కేంద్రానికి చెందిన కటికర్ల సవారి మృతి చెందడం బాధాకరమని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం డిండి గ్రామంలో సవారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ సునీతా జనార్దన్ రావు, సర్పంచ్ సాయమ్మ కాశన్న, శ్రీనివాస్‌గౌడ్, శ్రీను,బి.తిర్పతయ్య పాల్గొన్నారు.

రాగ్యానాయక్ జీవితం ఆదర్శనీయం



మిర్యాలగూడ టౌన్ : రాగ్యానాయక్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్



హాలియా : రాగ్యానాయక్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



తిరుమలగిరి : రాగ్యానాయక్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

హాలియా : మాజీ ఎమ్మెల్యే ధీరావత్ రాగ్యానాయక్ గొప్ప నాయకుడని, ఆయన జీవితం అందరికీ ఆదర్శప్రాయమని ఆలిండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాణావత్ బాబురావునాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆంగోతు భగవాన్‌నాయక్ అన్నారు. ఆలిండియా బంజారా సేవా సంఘం, అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం హాలియా పట్టణంలో రాగ్యానాయక్ 22వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు కేతావత్ బిక్షనాయక్, నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవినాయక్, నాయకులు రవినాయక్, రవినాయక్, కోశాధికారి సక్రునాయక్, మండల అధ్యక్షుడు పాండునాయక్, పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో చెరగని ముద్ర రాగ్యానాయక్

మిర్యాలగూడ టౌన్ : నక్సలైట్ల చేతిలో హత్యకు గురైనా దేవరకొండ మాజీ ఎమ్మెల్యే ధీరావత్ రాగ్యానాయక్ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నాడని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్ అన్నారు. శుక్రవారం దేవరకొండ మాజీ ఎమ్మెల్యే ధీరావత్ రాగ్యానాయక్ 22వవర్ధంతి సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాగ్యానాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న రాగ్యానాయక్ విగ్రహం వద్ద నివాళులర్పించి రక్తదాన శిబిరాన్ని రాగ్యానాయక్ సతీమణి భారతీ రగ్యానాయక్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు.అనంతరం స్వయంగా ఎమ్మెల్యే రక్తదానం చేసి ఆయనపై ఉన్న ప్రేమను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో రాగ్యానాయక్ కుమారుడు ధీరావత్ స్కైలాబ్‌నాయక్, దామరచర్ల ఎంపీపీ నందినిరవితేజ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : దేవరకొండ మాజీ ఎమ్మెల్యే దివంగత గిరిజన నేత ధీరావత్ రాగ్యానాయక్ 22వ వర్ధంతి సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ శుక్రవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద రాగ్యానాయక్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట కౌన్సిలర్ ఉదయ్ భాస్కర్, బీఆర్ఎస్ నాయకులు ఖాధర్ ఉన్నారు.

అనాథ ఆశ్రమంలో అన్నదానం

దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, దివంగత గిరిజన నేత ధీరావత్ రాగ్యానాయక్ 22వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం పట్టణంలోని దుబ్బతండా వద్ద గల ఫెయిత్ బంజార అనాథాశ్రమం నిర్వాహకులు ధీరావత్ హన్యానాయక్ ఆధ్వర్యంలో పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన ఆత్మకు శాంతి చేకురాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ భారతీ రాగ్యానాయక్, తకుమారుడు సైకిలాబ్ నాయక్, పాస్టర్ రమాబాయి పాల్గొన్నారు.

రాగ్యానాయక్‌కు నివాళి

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : దివంగత నేత మాజీ ఎమ్మెల్యే దీరావత్ రాగ్యానాయక్ 22వ వర్ధంతి వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గిరిజనులకు ఆయన చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బాలునాయక్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణా నాయక్, నాయకులు ముని, అంజి, నరేష్, శ్రవణ్, పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి



మాట్లాడుతున్న నర్సింహ

చింతపల్లి : ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి నర్సింహ కోరారు. శుక్రవారం మండల పరిధిలోని కుర్మేడులో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ చింతపల్లి మహాసభకు ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా ఏడుకొండలు, ఉపాధ్యక్షుడిగా నర్సింహా, మహిళా అధ్యక్షురాలిగా లింగంపల్లి ఐమావతి, కోశాధికారిగా ఇరిగి స్వామి, కన్వీనర్‌గా గోవర్ధన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, ఆయాదగిరి, కృష్ణారెడ్డి, హనుమంతు పాల్గొన్నారు.

విశ్రాంత అధ్యాపకుడికి డాక్టరేట్



మిర్యాలగూడ : మిర్యాలగూడ పట్టణానికి చెందిన విశ్రాంత జూనియర్ లెక్చరర్ మొహ్మద్ ఇస్మాయిల్‌కు డాక్టరేట్ లభించింది. మొహ్మద్ ఇస్మాయిల్ మూడేళ్లు కష్టపడి హిందీ సాహిత్యంలో ముస్లిం జీవన్ అనే అంశంపై విశ్వవిద్యాలయ హిందీ విభాగ అధిపతి షకీలాఖానం పర్యవేక్షణలో పరిశోధన చేసి వ్యాసాన్ని సమర్పించారు. దీంతో ఈనెల 28న హైదరాబాద్‌లో జరిగిన బీఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో యుజీసీ చైర్మన్ ఎం.జగ్దీష్‌కుమార్ చేతుల మీదుగా ఇస్మాయిల్ డాక్టరేట్ అందుకున్నారు.